జైల్లో ఉన్న రైతులను వెంటనే విడుదల చెసి రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి: మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు

ట్రిబుల్ ఆర్ రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిదే

జైల్లో ఉన్నటువంటి రైతులను పరామర్శించడానికి వచ్చిన విహెచ్. హనుమంతరావు

భువనగిరి,జూన్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి):- రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దే ఏడ్చిన ఎవుసం.. బాగుపడదని ప్రగల్భాలు పలికిన సిఎం కేసీఆర్, ట్రిబుల్ ఆర్ ఆర్ రోడ్డు విషయంలో పలుసార్లు అలైన్మెంట్ మార్చి,పాలక ప్రభుత్వానికి అనుగుణంగా,రియల్ టర్లకు అనుకూలంగా రైతుల భూములను లాక్కోవడం, ఇదేమిటని రైతులు ప్రశ్నిస్తే, రైతులను జైల్లో పెట్టడం ఎంతవరకు సమంజసమని మాజీ రాజ్యసభ సభ్యుడు విహెచ్. హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జైల్లో ఉన్న రైతులను పరామర్శించడానికి వచ్చిన తనను అనుమతించకపోవడాన్ని నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా జైలు కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులతో విహెచ్ ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పిసిసి మాజీ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు మాట్లాడుతూ సన్న,చిన్న కారు రైతులను దళిత బడుగు బలహీన వర్గాలను కెసిఆర్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి నాన్బెట్కలబుల్ కేసులతో జైలు పంపించడానికి తీవ్రంగా ఖండిస్తూ, బాధితులను మొదటి ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మోటకొండూరు మండలం నుంచి యాదగిరిగుట్ట మీదుగా వెళ్లాల్సినటువంటి అలైన్మెంట్ను, రాయిగిరి మీదుగా బోనగిరి మండలంలోని ఐదు గ్రామాల వైపు తీసుకురావడానికి ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముగాస్తున్నటువంటి ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఫైళ్ల శేఖర్ రెడ్డి ల సహకారంతోటే రియల్ ఎస్టేట్ వ్యాపాలకు అనుకూలంగా అలైన్మెంట్ను మార్చడం భావ్యం కాదన్నారు. ఇందులో సన్న, చిన్న కారు రైతులు 456 ఎకరాలు భూమిని కోల్పోవడం,ఒక రాయిగిరి గ్రామంలోని నాలుగు పర్యాయాలుగా భూములను లాక్కున్నటువంటి ప్రభుత్వం, ఒకసారి ఎన్హెచ్ నేషనల్ హైవే కోసం, కాలేశ్వరం ప్రాజెక్టు కోసం,యాదాద్రి డెవలప్మెంట్ కోసం,రాగీరు పేద రైతుల యొక్క భూములను గుంజుకోవడానికి నిరసిస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టినటువంటి రైతులను పరామర్శించకుండా, వాళ్ళకు మనోధైర్యం చెప్పకుండా జగదీశ్వర్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించుకునే సమావేశాన్ని విచ్చేసి రైతులను పరామర్శించకపోవడం, మంత్రిని తీసుక వస్తానని హామీ ఇచ్చిన శేఖర్ రెడ్డి రాకపోవడాన్ని ఇది కేవలం రైతుల ప్రభుత్వం కాదు,ఇది దళిత ల వ్యతిరేక ప్రభుత్వమని పేదల పట్ల అరాచకం సృష్టిస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్, పేదల పట్ల రైతుల ప్రభుత్వం అని ప్రగాల్భాలు చెబుతున్నటువంటి కేసీఆర్ రేపు ఆవిర్భావ దినోత్సవాల్లో రైతులకు ఈ ట్రిబుల్ ఆర్ రైతుల విషయంలో వెంటనే అలైన్మెంట్ మార్చాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ రైతుల సమస్యలను పరిష్కరించని ప్రభుత్వంపై వచ్చే ఎన్నికల్లో రైతులు పాలక ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి రైతులకు తగు న్యాయం చేయాలని, లేనియెడల ప్రభుత్వ పాలకులను నిలదీస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఇకనైనా రైతులపై పెట్టిన నాన్ బేలేబుల్ కేసులను, ఇతర కేసులను వెంటనే ఎత్తివేసి జైల్లో ఉన్న రైతులను విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో... బీసుకుంట్ల సత్యనారాయణ,పిట్టల బాలరాజు చల్లగురుగుల రగుబాబు,నిసంగి విద్యాసాగర్,చిక్కుల వెంకటేశం, ఎడమ పవన్,మాజర్, సలవుద్దీన్ దాసరి మధు,కనుకుంట్ల కొండల్ శ్యామ్ లు పాల్గొన్నారు.

ప్రతినిధిరామంతపూర్ పెద్ద చెరువు వద్ద జరుగుతున్న ఎస్ ఎన్ డి పి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఎస్ఆర్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి,గరిక సుధాకర్,నందికంటి శివ, తదితరులు పాల్గొన్నారు.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

శ్రీశ్రీశ్రీ గంగాలక్ష్మి భవాని దేవాలయంలో శ్రీ విజయ గణపతి,వల్లిదేవసేన సమేత సుబ్ర మణ్యేశ్వర స్వామి శివలింగము, ధ్వజస్తంభ నవగ్రహ ప్రతిష్ఠ ఆహ్వాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పలు పూజా కార్యక్రమాలలో పాల్గొన్న,ఉప్పల్ నియోజకవర్గ బిఅర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు కృషి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ పారిశ్రామిక వాడలో ప్రజల సమస్యల పై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలసి అవుల రవీందర్ రెడ్డి పాదయాత్ర చేశారు. ప్రజలు త్రాగు నీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి వెంటనే నిధులు మంజూరు చేయాలని, నెల గడువులోనే పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇందిరానగర్ ప్రాంతంలో నిరుపేదలు నివాసముంటున్నారని ఇంతవరకు వారిని పట్టించుకున్న నాధుడే లేడని కానీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ వారి సమస్యలను గుర్తించి అడిగిన వెంటనే ఈ ప్రాంతానికి రోడ్లు, విద్యుత్ దీపాలు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించామని అక్కడక్కడ పెండింగ్ లో ఉన్న పనులు కూడా త్వరితగతిని పూర్తి చేసేందుకు మరియు సమస్యను గుర్తించేందుకు పాదయాత్ర నిర్వహించామని ఈ పాదయాత్రలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

జీవో 59 ను30 నోటిఫైడ్ కింద పేద ప్రజల భూములను క్రమబద్ధీకరణ కోసం న్యాయం చేయాలి

మాజీ మేయర్ బొంతు రామ్మోహన్

ఉప్పల్, జూన్ 1 (వాయిస్ టుడే):- ఉప్పల్ నియోజవర్గంలోని జీఓ59 కింద 30 నోటిఫైడ్ మురికివాడల్లో నివసిస్తున్న పేద ప్రజలు తమ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వ భూములకు గవర్నమెంట్ విలువలో 10% మాత్రమే వసూలు చేయాలని,పాత,కొత్త ఆప్లికేషన్స్ కి కూడా ఇదే వర్తింపజేయాలని నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కోరుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా మురికివాడల్లో నివసిస్తున్న పేద బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం వాటిని వేంటనే క్రమబద్ధీకరించాలని కలెక్టర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్, సీఎం ఉన్నత ఆధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ ఎస్ నాయకుల బృందం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసిన వారిలో కార్పొరేటర్ గీతా ప్రవీణ్, గొల్లూరి అంజయ్య, మాజీ కార్పొరేటర్గంధం నాగేశ్వర్‌రావు, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు హెచ్బి కాలనీ ప్రెసిడెంట్ ప్రవీణ్ వంజరి పాల్గొన్నారు.

జైల్లో ఉన్న త్రిబుల్ ఆర్ రైతులను బే షరతుగా విడుదల చేయాలి.. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి: టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

త్రిబుల్ ఆర్ రైతులను జైలుకు పంపించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

భువనగిరి,జూన్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి):- త్రిబుల్ ఆర్ రైతులను అక్రమంగా అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి జైల్ లో పెట్టినందుకు నిరసనగా గురువారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి త్రిబుల్ ఆర్ రైతులకు అండగా ఉంటామని, రైతుల మీద పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి జైల్లో ఉన్న రైతులను బే షరతుగా విడుదల చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ బాధితుల రైతుల ఆధ్వర్యంలో 48 గంటల రిలే నిరాహార దీక్ష శాంతియుతంగా చేపట్టి గత నెల 30 న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల ఏర్పాటు కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు వివిధ ప్రజా ప్రతినిధులు ఉమ్మడి జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న జిల్లా మంత్రి ఎమ్మెల్యేలు కలెక్టర్ కార్యాలయం వద్దనే 48 గంటలుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న త్రిబుల్ ఆర్ రైతులకుగ అండగా ఉంటానని సంఘీభావం తెలుపుతారని,ఆశతో ఎదురు చూశారు. రైతులకు స్థానిక శాసనసభ్యుడు పైల్ల శేఖర్ రెడ్డి నిరాహార దీక్ష శిబిరం వద్దకు రాకుండా, రైతులు త్రిపుల్ ఆర్ బాధితులకు భరోసా కల్పిస్తానని నమ్మకంతో ఎదురుచూసిన రైతుల శిబిరానికి రాకుండా జిల్లా కలెక్టర్ కార్యాలయం యొక్క ద్వారా నుండి వెళ్లాల్సిన మంత్రి,ఎమ్మెల్యేలు,కలెక్టర్ బంగ్లా నుండి వెళ్లే దారిలో వెళ్లిపోవడాన్ని ఆగ్రహించిన రైతులు శాంతియుతంగా మంత్రిని కలిసేందుకు పరుగులెత్తితే, పోలీసులు అక్రమంగా వాళ్ళపై దాడి చేసి,అక్రమంగా అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మీరు ఇదేనా సంఘీభావం తెలుపుతున్నది,ఇదేనా మీ మద్దతు కావున వెంటనే జైల్లో ఉన్న రైతులను అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రమోద్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,కౌన్సిలర్ వడిచెర్ల కృష్ణ యాదవ్, కైరంకొండ వెంకటేష్,పడిగల రేణుకా ప్రదీప్, నజీమా,సలావుద్దీన్ సేవాలాల్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్, మాదాసు గోవర్ధన్, తాడూరి నరసింహ, గుర్రం శీను కొల్లూరి రాజు దర్గాయి దేవేందర్ నాకోటి రాము ప్రజాసంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ ఇటుకల దేవేందర్ బీసీ సంఘం నాయకులు కొడారి వెంకటేష్ కొల్లూరు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి ఇల్లు కూలిపోయిన వారికి ప్రభుత్వం పునరావసం కల్పించాలి

- సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్

మేడిపల్లి,జూన్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి):- మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1వ డివిజన్ భగత్ సింగ్ నగర్లో అకాల వర్షానికి నష్టపోయిన కాలనీ బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు. గురువారం రోజు ఉదయం భగత్ సింగ్ నగర్ ను ఆయన సందర్శించారు. భగత్ సింగ్ నగర్ కాలనీ లో నిన్న సాయంత్రం అకాల గాలివానకు గుడిసెలు చల్లా చదురుగా అయ్యాయని, చెట్ల కొమ్మలు విరిగి గుడిసెల మీద పడడంతో నిరాశ్రయులైన పేదలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు. గాలివానకు విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ అయి వీధి దీపాలు వెలకపోవడంతో రాత్రి బిక్కుబిక్కుమంటు జీవనం కొనసాగించారన్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు, విద్యుత్ అధికారులు వెంటనే వీధి దీపాలను మరమ్మతులు చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు జ్యోతి, సిపిఐ నాయకులు ఇస్తారి,సోమరాజు, రంగనాథ్ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

మేడిపల్లి,జూన్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నివాసంలో తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికుల సంక్షేమానికి కృషి చేస్తానని,నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రావు, కోశాధికారి రవి,గోలి కృష్ణయ్య, బి ఆర్ ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,లేతాకుల రఘుపతి రెడ్డి, పిట్టల నరేష్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీ ఏర్పాటు చేయడం తథ్యం

బీజేపీ ఇంచార్జి మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి: ప్రజల గోసను తీర్చేందుకే బీజేపీ భరోసా యాత్రను చేపట్టిందని భారతీయ జనత పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి మాధవరం కాంతారావు అన్నారు. గురువారం నియోజకవర్గంలోని బోయినపల్లి డివిజన్ హాఫీజ్ పేట్ నందు కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం మరియు స్థానిక సమస్యలపై ప్రజలకు బీజేపీ భరోసాను కల్పిస్తూ నిర్వహించిన రెండో రోజు పాదయాత్రలో కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో పాదయాత్రలు కొనసాగించి ప్రజలు పడుతున్న బాధలు తెలుసుకుని వారికి భరోసా కలిపస్తున్నామన్నారు. తెలంగాణాకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలు నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూస్తామన్నారు. కేంద్రం అందిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటూ తామే చేస్తున్నట్లుగా చెప్పుకుంటున్నారన్నారని, తెలంగాణాలో నిరంకుశ పాలననను అంతమొందించేందుకు యావత్ తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందన్నారు. విద్యా, వైద్యం, ఉద్యోగాలు, మహిళా భద్రత, మౌళిక సదుపాయాలను కల్పించడంలో బీఆర్ఎస్ పార్టీ విఫలమైందని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని, తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల మోసపోయిన ప్రజల కోసమే బీజేపీ భరోసా యాత్ర కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. జిల్లా అధ్యక్షులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలనుండి పాదయాత్రకు మద్దతు లభిస్తోందని, విద్యావంతులు, మేధావులు, తెలంగాణవాదులు స్వచ్ఛందంగా మాతో పాదయాత్రలో పాల్గొంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆ మార్పు బీజేపీ తోనే సాధ్యమని ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ప్రజలు బీజేపీకి ఓటేసి గెలిపించేందుకు ఆసక్తి చూపుతున్నారని, నిరుపేద ప్రజల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

వార్డ్ కార్యాలయం పునర్నిర్మాణం పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి: శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని శంశిగూడలో ఉన్న జీఎచ్ఎంసి వార్డ్ ఆఫీస్ కార్యాలయంలో సుమారు రూ.8 లక్షల నిధులతో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వార్డ్ ఆఫీస్ భవన పునర్నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామని, కార్యాలయంలో ఫ్లోరింగ్, గోడలకు ప్యాచ్ వర్క్స్, మరుగుదొడ్ల నిర్మాణం మరియు పెయింటింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో చిన్నోళ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, వెంకటేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.